కలెక్టరేట్ ఎదుట ఏబీవీపీ నాయకుల ధర్నా

నిర్మల్ అర్బన్, జూన్ 28 : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ విబాగ్ కన్వీనర్ చంద్రగిరి శివ మాట్లాడుతూ.. జీవో నంబర్ 1 ప్రకారం పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్‌లు, యూనిఫాంలను విక్రయించకూడదనే నిబంధనలను ఉల్లగింస్తూ విక్రయాలు చేపడుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు స్పం దించి చర్యలు తీసుకోవాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, లక్ష్మణ్, మహేష్, సిద్ధార్థ దినేష్ తదితరులున్నారు.

లాసెట్ స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం

భైంసా, జూన్, 28: మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన సూదిగోనె అర్చిత గౌడ్ లాసెట్‌లో స్టేట్ 10వ ర్యాంకు సాధించడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ శుక్రవారం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం నుంచి విద్యారంగంలో రాణించడం శుభపరిణామమన్నారు.

టాన్స్‌జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 28 : నిర్మల్ జిల్లాలోని ట్రాన్స్‌జెండర్లు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జాతీయ గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఎ. నాగమణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌జండర్స్ సర్టిఫికెట్ కొరకు ప్రత్యేకంగా రూపొందించిన నేషనల్ పోర్టల్‌లో http;//transgender.dosje.gov.in వెబ్‌సైట్ నందు కావాల్సిన ధ్రువపత్రాలు(ట్రాన్స్‌జండర్స్ ఆధార్, అఫిడవిట్, ఫొటో) సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

డీఈవో కార్యాలయం ముట్టడి

ఎదులాపురం, జూన్ 28 : ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఏబీవీపీ కన్వీనర్ అక్షయ్ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కూడా ఉండడం లేదన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్తే బుక్స్, అధిక ఫీజులు, యూనిఫాంలు విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పేద విద్యార్థులు ఎలా చదువుకుంటున్నారని ప్రశ్నించారు. అనంతరం విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఏబీవీపీ నాయకులు మహేష్, హరీష్, ఉదయ్, నిఖిల్, విఘ్నేష్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ పోలీసుల తనిఖీ

ఎదులాపురం, జూన్ 28 : జిల్లా కేంద్రంలో మూడు రోజుల నుంచి ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగనే శుక్రవారం పట్టణంలోని కలెక్టరేట్ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బి.ప్రణయ్‌కుమార్ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్ చేస్తున్నామన్నారు.

పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

ఇంద్రవెల్లి, జూన్ 28 : శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని 300ల మంది విద్యార్థులకు టైగర్ గ్రూప్ ఆధ్వర్యంలో హిందూ వాహిణి జిల్లా అధ్యక్షుడు అర్య న్ మహారాజ్ పెన్నులు, పరీక్షల ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైగర్ గ్రూప్ సంస్థ జిల్లా అధ్యక్షులు జాదవ్ గోపాల్, మండలాధ్యక్షులు గావండే గజానంద్, సభ్యులు అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సులు నడుపాలని వినతి

బోథ్, జూన్ 28 : నిర్మల్ నుంచి బోథ్, మర్లపల్లి, నిగిని వరకు బస్సులు నడపాలని కోరుతూ శుక్రవారం బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి నిర్మల్ బస్ డిపో మేనేజర్ ప్రణీతకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ బస్సులు వేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ నాయకులు అనిల్ అప్ప, వీడీసీ గంగాధర్, షేక్ అబుద్ పాల్గొన్నారు.

వారతసంత వేలం రూ.3. 61 లక్షలు

నేరడిగొండ, జూన్ 28 : మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారసంతం వేలం పాట రూ.3లక్షల 61వేలకు నేరడిగొండకు చెందిన పట్టెపు ప్రకాష్ దక్కించుకున్నట్లు పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రజ్వీర్ తెలిపారు. శుక్రవారం నేరడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించగా పలువురు వేలంలో పాల్గొన్నారు. దీంతో చివరకు ప్రకాష్ దక్కించుకోవడంతోఅధికారులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కళాతోరణం ప్రారంభం

తలమడుగు, జూన్ 28 : మండలంలోని రుయ్యాడి గ్రామంలో గ్రామస్తులందరు కలిసి ఏర్పాటు చేసిన నూతన కళాతోరణాన్ని శుక్రవారం డైరీ మాజీ చైర్మన్, హసేన్, హుస్సేన్ దేవస్థాన అధ్యక్షుడు లోక భూమారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రైతుభరోసా మహాసభ

తలమడుగు, జూన్ 28 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 29న ముడుపు దామోదర్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా ప్రత్యేక మహాజన సభ సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి డీసీవో మోహన్ హాజరవుతున్నారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అక్రిడేషన్ రెన్యువల్ చేసుకోవాలి

తలమడుగు, జూన్ 28 : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు పొడిగించినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 30 వరకు గడువు ముగియనున్న నేపథ్యంలో జూలై నుంచి సెప్టెంబర్ వరకు గడువు పొడిగించిన సందర్భంగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు రెన్యువల్ చేసుకునే ముందు డీపీఆర్‌వో కార్యాలయంలో శనివారం అక్రిడిటేషన్ కార్డులపై స్టిక్కర్ వేయించుకొని ఆర్టీసీ డిపోకి వెళ్లాలని తెలిపారు.

రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు

కుంటాల, జూన్, 28 : ఖరీఫ్‌లో సాగు చేసిన వరి ధాన్యం 83,982 బస్తాలు, జొన్నలు 52,767 బస్తాలు కొనుగోలు చేయడం జరిగిందని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం అన్నారు. శుక్రవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘంలో ఉన్నటువంటి రైతులకు సకాలంలో రుణాలు అందించి రైతులకు సొసైటి తరపున అని విధాల సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, సెక్రటరీ నాగభూషణ్, అసిస్టెంట్ సీవోలు భోజేం ధర్, శ్రీనివాస్ రెడ్డి, సొసైటి డైరెక్టర్లు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం,జూన్ 28 : వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంప్లాయిమెంట్ సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయ ఆవరణలో ఎంఎస్ఎన్ కంపెనీ వారు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు జిల్లా 21 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థులకు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లో ఎంఎస్ఎన్ కంపెనీలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు.

ఆలయంలో చోరీ

ఎదులాపురం, జూన్ 28 : జిల్లా కేంద్రంలోని రాంగనగర్ పాత జాతీయ రాహదారి సమీపంలోని విఠలేశ్వర ఆలయంలో గురువారం రాత్రి దొంగలు పడ్డారు. ఆలయంలోని హుండీ పగులగొట్టి అందులోని నగదు, నగలు ఎత్తుకెళ్లారు. ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ విష్ణువర్ధన్ వేలిముద్రల నిపుణులు ఆలయంలో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

ఎదులాపురం, జూన్ 28 : సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భూక్తపూర్‌లోని కొలం బాలిక ఆశ్రమ పాఠశాలలో డ్రైడేను నిర్వహించారు. పాఠశాలలోని ఆవరణలో ఖాళీగా ఉన్న డబ్బాలు, నీల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తి ఏవిధంగా జరుగుతుందని విద్యార్థులకు చూపించారు. వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వారంలో రెండు రోజులు మంగళ, శుక్రవారంలో కచ్చితంగా డ్రైడే ను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీధర్, ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ, శాంతినగర్ మెడికల్ ఆఫీసర్ సాయిరామ్, ఎస్‌యువో బి.రఘునాథ్, ఎంటీఎస్ అనిల్, సాయిమానిక ,ఏఎన్ఎంలు ఉన్నారు.

నీల్వ ఉన్న నీటిలో దోమలార్వాను చూపిస్తున్న డీఎంహెచ్‌వో

దస్తురాబాద్ : నిల్వ ఉన్న నీటిని తొలగింపజేస్తున్న ఎంపీవో అనిల్ కుమార్

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, జూన్ 28 : పల్లెలలో వర్షాకాలపు వ్యాధులు ప్రభలకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జెడ్పీ సీఈవో గోవిందరావు, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. మండలంలోని వడ్యాల్, రాచాపూర్, పొట్టపెల్లి(కే) గ్రామాలను జడ్పీసీఈవో గోవిందరావు, మండలంలోని కనకాపూర్ గ్రామాన్నిజిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్‌లు సందర్శించారు. వారి వెంట జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో నసీరోద్దిన్, ఏపీవో ప్రమీల తదితరులున్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, జూన్ 28 : వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి, మైనింగ్‌శాఖ ఏడీ రవిందర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజ్వీర్, ఎంపీవో లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, సిబ్బంది పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, జూన్ 28 : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు. గాదిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఝరి పీహెచ్‌సీ వైద్యాధికారి సంజీవ్,హెచ్ ఈవో పవార్ రవీందర్ ఉన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జూన్ 28 : వానకాలంలో ప్రబలే సీజినల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎంపీవో అనిల్ కుమార్ సూచించారు. మండలంలోని భూత్కుర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనిల్,అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి,ఆశ కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

తాంసిలో..

తాంసి, జూన్ 28 : మండల కేంద్రంలో శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మోహన్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపు నీరు నిలిచి ఉండడం ద్వారా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ తులసిరాం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడిగొండ : నిల్వఉన్న నీటిని తొలగిస్తున్న సిబ్బంది

కప్పర్ల గ్రామంలో

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావ్యవాణి అన్నారు. మండలంలోని కప్పర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు అందించి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఫ్రై డే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుక్యా నరేష్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ

తాంసి(భీంపూర్)లో..

తాంసి(భీంపూర్), జూన్ 28 : ప్రజలు తమ ఇంటి పరిసరాలను, ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. డ్రై డే పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇక్కడ మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు బి గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీ జె.మాయావతి, ఆరోగ్య కార్యకర్త నఫీజ, ఆశా కార్యకర్త ఎం.కళావతి పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాల తనిఖీ

నర్సాపూర్ జి, జూన్ 28 : మండల కేంద్రములోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని 'నమస్తే తెలంగాణ' పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మండల విద్యాధికారి శుక్రవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వంట చేసే కార్మికులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. వంట గదిలో బియ్యాన్ని పరిశీలించారు. నిల్వ ఉంచిన బియ్యం కావడంతో పురుగులు పట్టాయని వాటిని మరలో నూర్పిడి చేసి శుద్ధి చేశామని వంట చేసే కార్మికులు తెలిపారు. మధ్యాహ్న భోజ నం వండుటకు నాణ్యమైన సరుకులను మాత్రమే వాడాలని సూచించారు. భోజనం విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయ న తెలిపారు. ఇక్కడ రఫీ, షఫీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో కస్తూరి శంకర్

నమస్తే ఎఫెక్ట్

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిర్మల్ అర్బన్, జూన్ 28 : నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వైద్యాధి కారి రాగిణి వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిద్ధ పద్మ, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

జైనథ్, జూన్ 28 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నయనత అన్నారు. శుక్రవారం జైనథ్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్నూర్, జూన్ 28 : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కోత్తపల్లి (హెచ్)ఉప ఆరోగ్యకేంద్రం పరిధిలోని 35 మంది గర్భిణీలకు శుక్రవారం వైద్యాధికారి రాంబాబు వైద్య పరీక్షలు చేశారు. ఇక్కడ సీహెచ్‌వో లక్ష్మి, హెచ్ఈవో నాందేవ్, పీహెచ్ఎన్‌వో సుశీల, ఆరోగ్యపర్యవేక్షలు సత్యవ్వ, చరణ్‌దాశ్, వైద్యసిబ్బంది రాజమణి ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భైంసా, జూన్, 28 : పట్టణంలోని ఆరాధన దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం భట్టిగల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమా రు 200ల మంది రోగులకు ఉచిత వైద్యం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఇందులో డా. స్నేహారెడ్డి, నాయకులు తూమోల్ల దత్తు, తోట రాము ఉన్నారు.

సీడీపీవోపై చర్యలు తీసుకోండి

పెంబి, జూన్ 28 : ఖానాపూర్ ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్ల నుంచి అక్రమంగా డబ్బులు వసులు చేసిన సీడీపీవోపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాదిత అంగన్వాడీ టీచర్ ఆధారాలతో సహా ఉన్నత అధికారులకు ఫిర్యాధు చేసిన సీడీపీవోపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలకు తావిస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు గాండ్ల శంకర్, సుతారి మహేందర్, రాజుం రియాజ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

ముథోల్, జూన్, 28: నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని నయాబాదీ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని చౌరస్తా మధ్యలో ఏర్పాటు చేయాలని ముథోల్ గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను తన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పనులు జరుగుతుండగా రోడ్డు వెడల్పు కావడంతో అంబేద్కర్ విగ్రహాన్ని మధ్యలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మధ్యలో ఏర్పాటు చేసే విధంగా చూస్తానని గ్రామస్తులకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, దేవోజీ భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుకోవాలి

ఉట్నూర్ రూరల్, జూన్ 28 : పర్యావరణాన్ని కాపాడుకోవలిసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాక్షన్ ఎయిడ్ హెచ్ఆర్‌డీ మర్సుకోల తిరుపతి అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు ఆశన్న, ఉపాధ్యాయులు శ్యాముల్, రవి చందర్‌గౌడ్, రాజరాం, వైట్ యూత్ అధ్యక్షుడు సాధిక్ సిద్ధికి, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కుంటాల, జూన్, 28: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రజనీకాంత్ అన్నారు. శుక్రవారం లింబా (కే)లో గ్రామస్తులకు ట్రాఫిక్ రూల్స్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవాలి

నేరడిగొండ, జూన్ 28 : ఆదివాసీ గిరిజన తండాల్లో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని చెలరేగి పోతున్న నకిలీ వైద్యులు(ఆర్ఎంపీ) గిరిజన మహిళ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ స్యూరపేట జిల్లా ఎంజీ నగర్ తాండకు చెందిన ఓ మహిళకు మూడో కాన్పు కూడ ఆడపిల్ల ఉందని ఇద్దరు ఆర్ఎంపీలు కోదాడలోని ఓ ప్రైవేటు దవాఖానలో స్కానింగ్ చేయించారని పేర్కొన్నారు. అధిక రక్తస్రావమై మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అర్హత లేని ఆర్ఎం పీలు అమాయక గిరిజనుల ప్రాణాలతో ఆడుకోవడం హేయమైన చర్య అని వెంటనే ప్రభుత్వం, సంబధిత అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఎదులాపురం, జూన్ 28 : జిల్లా వ్యాప్తంగా అవుట్‌సోర్సింగ్ ఏఎన్ఎంగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కారిచండంతోపాటు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, ఏఎన్ఎంలు కవిత, విద్య, సుజాత తదితరులు ఉన్నారు.

రిమ్స్ సూపరింటెండెంట్‌కు వినతి

ఎదులాపురం, జూన్ 28 : కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ వచ్చే 3వ తేదీన కోఠిలోని డీఎంఈ కార్యలయం ఎదుట జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రిమ్స్‌బ్రాంచ్ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. నిర్వహించే ధర్నాకు రిమ్స్, సూపర్ స్పెషా లిటి, మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటి, పేషెంట్‌కేర్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇందు గాను రిమ్స్ సుపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. కలిసిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.ముజీప్, రిమ్స్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎండి.ఖాసీం, సంఘం సీనియర్ నాయకులు ఉన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 28 : విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజ నంను పరిశీలించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. మధ్యాహ్నభోజనం, విద్యాబోధన, ఏకరూప దుస్తులు పలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ప్రతి రోజు గుడ్డు, పాలు, పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. తాగునీరు, వెంటిలేషన్, మరుగుదొడ్లు, విద్యుద్దీకరణ పనులు చేపట్టాల్సిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సిలిండర్‌పేలి ఇల్లు దగ్ధం

ఖానాపూర్ రూరల్, జూన్ 28 : మండలంలోని సత్తనపల్లి గ్రామంలో సిలిండర్ లీకేజ్‌తో శుక్రవారం మూడు ఇండ్లు అగ్ని ప్రమాదానికి దగ్ధం అయ్యాయి. బాధితులు నిత్యవసర సరుకులతో పాటు ఇంటిలో దాచుకున్న లక్ష రుపాయలు కాలిపోయినవని రోధించారు. తాము కట్టుబట్టలతో సహా అన్ని సరుకులు కోల్పోయినట్లు వివరించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకోన్నారు. సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రమాదం జరిగిన సంఘటన వాస్తవమని పూర్తి వివరాలు వివరిస్తామని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

పీవీ నరసింహరావు చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎదులాపురం, జూన్ 28 : మాజీ ప్రధాని దివంగత నేత పీవీ నర్సింహారావు సేవలు భారత జాతి ఎన్నటికి మరువలేనివని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మావల మండల కేంద్రంలో ఆయన నివాసంలో పీవీ నరసిం హరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, నాగ రాజు, రంజిత్, శ్రీనివాస్, వెంకటేష్, అడెల్లు, దినేష్ ఉన్నార